ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 03 జూన్ , 2026 | పేజీలు : 07



వివరాలు మెయిన్‌లో

అమరుల త్యాగాల ఫలమే నేటి ప్రగతి

# అమరుల త్యాగాల ఫలమే నేటి తెలంగాణ

ధాన్యం కొనుగోలులో రాష్ట్రంలోనే ముందు వరుసలో నల్లగొండ

నల్లగొండ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ** : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నల్లగొండలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈవేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం,శంకర్ నాయక్,నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిలతో కలసి ఆవిష్కరించి జిల్లా ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎందరో అమరవీరుల త్యాగఫలితంగా 4 కోట్ల ప్రజల 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.నల్లగొండ జిల్లా విప్లవాల పురిటిగడ్డ అని,సాయుధ పోరాటం నుంచి మలిదశ ఉద్యమం వరకు ఈగడ్డ సింహభాగం పాత్ర పోషించిందని కొనియాడారు.నాడు ప్రజల ఆకాంక్ష కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా విసిరికొట్టి ఆమరణ నిరాహార దీక్షకు దిగిన చరిత్ర తనదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతోందని,జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తనదని స్పష్టం చేశారు.రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జరుగుతున్న ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సాధించిన వివిధ శాఖల ప్రగతి వివరాలను మంత్రి వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ద్వార జిల్లాలో మహిళలు,ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 10 కోట్ల 83 లక్షల ఉచిత ప్రయాణాల ద్వారా రూ.508.85 కోట్ల లబ్ధి చేకూరింది. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 2,52,963 మంది లబ్ధిదారులకు రూ.44.12 కోట్ల సబ్సిడీ అందించారు.ధాన్య సేకరణలో ప్రథమ స్థానం ఉందని యాసంగి 2025 26 సీజన్‌లో క్వింటాకు రూ.2,389 మద్దతు ధర చెల్లించి,459 కేంద్రాల ద్వారా 7,24,033 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపిన జిల్లా కలెక్టర్‌ను మంత్రి అభినందించారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే 78,650 మంది రైతుల ఖాతాల్లో రూ.1,223.88 కోట్లు జమ చేశారు.అలాగే రైతు భరోసా కింద వానాకాలం, యాసంగి సీజన్లలో కలిపి వందల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతు రుణమాఫీ పథకం కింద 2,33,981 మంది రైతులకు రూ.2,004.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి.ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో జిల్లాకు 18,837 ఇండ్లు మంజూరు కాగా, పురోగతిలో ఉన్న గృహాలకు ఇప్పటివరకు రూ.275 కోట్లు లబ్ధిదారులకు చెల్లించారు. 2,067 గృహాలు పూర్తి కాగా, రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇండ్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎస్‌పి శరత్ చంద్ర పవార్,అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,డిప్యూటీ మేయర్ అస్రఫ్ అలీ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,స్థానిక కార్పొరేటర్ కవిత,జిల్లా అధికారులు,ఇతర ప్రజాప్రతినిధులు,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.







## పోలీస్ పరేడ్ మైదానంలో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు శకటాల ప్రదర్శన

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ఉట్టిపడేలా నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.పేరిణి శివతాండవం నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## గ్రామ, వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : కలెక్టర్

జూన్ 4, 6, 8, 10 తేదీలలో పకడ్బందీగా నిర్వహణ

**ప్రజాపక్షం/యాదాద్రి** : జిల్లా వ్యాప్తంగా జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న గ్రామ సభలు, వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుకు వివరించారు. మంగళవారం హైదరాబాద్ నుండి సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ సివి ఆనంద్ లు అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మండలాల వారీగా గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన  ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ, పర్యావరణ వారోత్సవాలను కొనసాగిస్తూనే ఈ సభలను విజయవంతం చేస్తామని సీఎస్కు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సభలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

చేపల వ్యాపారానికి వెళ్తుండగా కారు ఢీకొని దుర్మరణం

**ప్రజాపక్షం/హాలియా:** చేపల వ్యాపారం కోసం ఆటోలో బయలుదేరిన యువకుడిని ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొనడంతో రుద్రాక్ష కుమార్ అనే యువకుడు దుర్మరణం చెందాడు.సంఘటనకు సంబంధించి హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జాతీయ రహదారి 565పై బంటువారిగూడెం గ్రామ శివారులో మంగళవారం ఈ ప్రమాదం జరిగింది. చేపల వేటకు ఆటోలో వెళ్తున్న రుద్రాక్ష కుమార్ (38)ను హాలియా నుంచి నల్లగొడ వైపు వస్తున్న కారు ఎదురుగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న రుద్రాక్ష కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనను చూసిన స్థానికులు అతడిని చికిత్స కోసం నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే కుమార్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య రుద్రా జయసుధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.








## మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం రాయినిగూడెంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎల్గూరి ఇందిరా వీరయ్య గౌడ్, మాజీ ఎంపిటిసిలు ఎల్గూరి వెంకటేశం, మేకలబోయిన శేఖర్, మాజీ సర్పంచ్ ముత్యాల సైదులు, మాజీ మూసి వైస్ చైర్మన్ కొప్పుల రాంరెడ్డి, చిత్తలూరు కృష్ణ, నంద్యాల బిక్షంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతు డిస్కం నిర్మాణం ఆపివేయాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రీ పెయిడ్ మీటర్లు బిగించే ఆలోచన విరమించుకోవాలని తుంగతుర్తి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో డిస్కం నిర్మాణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి పార్టీ కార్యాలయం జాతీయ జెండాను తాటికొండ సీతయ్య ఎగురవేయగా బిఆర్ఎస్ పతకాన్ని గోపగాని రమేష్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, సర్పంచులు ఎల్లయ్య, శ్రీనివాస రెడ్డి, వెంకటమ్మ, కర్ణాకర్, మెదడుల రమేష్, నాయకులు పాల్గొన్నారు

## నిత్యావసర వస్తువుల పంపిణీ

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో మంగళవారం తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ జెండా ఆవిష్కరించారు. పారిశుద్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్ ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ సభ్యులు చిన్నలచ్చి శంకరమ్మ, కప్పల మంగమ్మ, పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, అమినొద్దీన్, పారిశుద్య కార్మికులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 14 సంవత్సరాలు కొట్లాడి ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగా, సోనియా గాంధీ కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంపై విషం కక్కడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఊరుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తహశీల్దార్ దయానందం, మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, నల్లు రామచంద్రా రెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.



# సిపిఐ నేతకు ఘన నివాళులు



**ప్రజాపక్షం/రామన్నపేట :** సిపిఐకి చెందిన ప్రముఖ నాయకుడు ఎర్రజెండ చేతబట్టి గ్రామ గ్రామాన తిరిగి పార్టీ శాఖలను ఏర్పాటు చేసిన విప్లవయోధుడు కామ్రేడ్ బొడుగు వెంకటయ్య 20వ వర్ధంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలో మంగళవారం ఆయన స్తూపం వద్ద మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహా జెండా ఆవిష్కరణ చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ పేదల, కార్మికుల, రైతుల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారని, కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేశారని, అప్పటి రామన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డితో కలిసి పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయమైనవన్నారు. అనంతరం గంగాపురం యాదయ్య మాట్లాడుతూ ఆయన మరణించి రెండు దశాబ్దాలు గడిచినా ఆయన ఆశయాలు,సిద్ధాంతాలు ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొల్గొని బాలగోని మల్లయ్య, ఊట్కూరు భగవంత, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, జగన్నాథం పంతులు, సంగిశెట్టి పొండు, వీసం గాలయ్య, ఏనుగుల రమేష్, కళ్లెం యాదగిరి, ఊట్కూరి కృష్ణ, ఏఐటియుసి మండల అధ్యక్షుడు సమ్మయ్య, జెల్ల అశోక్, గోషిక నవీన్ కుమార్, మల్లేశం, సుదర్శన్, ఎర్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే వికసిత తెలంగాణ సాధ్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బిజెపితోనే వికసిత తెలంగాణ సాధ్యమని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో బిజెపి పోషించిన చారిత్రాత్మక పాత్ర మరువలేనిదన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అప్పటి యూపిఏ ప్రభుత్వం కాలయాపన చేస్తుంటే పార్లమెంట్ లోపల, బయట బిజెపి గట్టిగా ఒత్తిడి తెచ్చిందని చెప్పారు. దివంగత నాయకురాలు సుష్మాస్వరాజ్ పార్లమెంట్‌లో గళం విప్పి, కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ బిల్లు పాస్ కావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, నాయకులు చల్లమల్ల నరసింహ, ఎండి అబీద్, సలిగంటి వీరేంద్ర, అలుగుబెల్లి సైదిరెడ్డి, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, సంధ్యాల సైదులు పాల్గొన్నారు.



## సూర్యాపేట అభివృద్ధిపై పాలకుల నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట పట్టణ అభివృద్ధిపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఇల్లందు ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ మాస్‌లైన్ (ప్రజాపంథ) రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య విమర్శించారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన పాదయాత్రలో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య తీవ్ర రూపం దాల్చిందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి పాలకులు స్పందించడం లేదన్నారు. రాబోయే వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైటెక్ బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు అండర్‌పాస్‌ల నిర్మాణం చేపట్టాలని, జనావాసాల్లో ఉన్న బార్‌లు, వైన్‌షాపులను తరలించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు భీమా, గృహ వసతి కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బందిని పెంచాలని కోరారు. సువెన్ ఫ్యాక్టరీ నుంచి విడుదలవుతున్న విషపదార్థాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, లేకుంటే ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్ కుమార్, గొద్దలి నర్సయ్య, మారసాని చంద్రకళ పాల్గొన్నారు.






## మాట నిలబెట్టుకున్న కెటిఆర్

**రాజేష్ తల్లికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం**

**ప్రజాపక్షం/కోదాడ:** పోలీస్ కస్టడీలో చిత్రహింసలకు దుర్మరణం పాలైన కర్ల రాజేష్ కుటుంబాన్ని ఓదార్చి ఔదార్యంతో ఆర్థికసాయాన్ని అందిస్తానన్న టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం కోదాడలోని రాజేష్ తల్లి లలితమ్మకు కెటిఆర్ పంపిన ఐదు లక్షల రూపాయల చెక్కును బొల్లం మల్లయ్యయాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకుడైన కర్ల రాజేష్ మృత్యువుకి పోలీసుల కస్టడీలోనే చిత్రహింసల పాలై మృతి చెందాడని , ఐతే ఇప్పటి వరకు బాధ్యులైన పోలీసులను అరెస్టు చేయకపోవడం శోచనీయమన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు కుటుంబ సభ్యులు అని చెప్పే మంత్రి ఉత్తమ్ ఇప్పటి వరకు రాజేష్ కుటుంబాన్ని పరామర్శించే సమయం లేకపోవడం దారుణమన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె నయీం, పైడిమర్రి సత్యబాబు, కౌన్సిలర్లు చీమ నరేష్, చీమ శ్రీనివాస్, కర్ల సుందర్‌బాబు, ఉపేందర్, కరీముల్లా, బాబాతాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ పెంటయ్య సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయజెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మూగ జీవాలకు విశిష్ట సేవలు అందిస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్యను సంఘం పక్షాన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ పెంటయ్య ఒక జాతీయ అవార్డు, మూడు రాష్ట్ర అవార్డులతో పాటు 14 జిల్లా అవార్డులు అందుకోవడం ఆయన నిరంతర కృషికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ నాయకులు పందిరి రఘువరప్రసాద్, తమ్మనబోయిన వీరబాబు, వరకాల జానయ్య, గులాం యస్దని, భ్రమరాంబ, హాజీనాయక్, జగిని శంభయ్య, తిరపతమ్మ, బాలేమియా పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎవరైనా విత్తన డీలర్లు రైతులకు నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో రుషేంద్రమణి అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ సాయి మహేశ్వర ఫర్టిలైజర్, సిద్ధివినాయక ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎవరైనా నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, బిల్ బుక్స్, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు అన్ని సక్రమంగా నిర్వహించాలని అన్నారు. డీలర్లు ఎమ్మార్పీకి మించి విత్తనాలను విక్రయించినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆమె వెంట ఏఈవోలు పాల్గొన్నారు.





## దాతలు ముందుకు రావడం అభినందనీయం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** స్కూల్ విద్యార్థుల వసతుల కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని గూడెపుకుంట తండ ప్రాథమిక పాఠశాలకు సబ్ ఇంజనీర్ మిథున్ నాయక్ ఫర్నీచర్ నిమిత్తం రూ.24వేల నగదును విరాళంగా అందజేశారు. గ్రామ నాయకులు గుగులోత్ భిక్షం ఒక స్టీల్ బీరువాను బహుకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ లచ్చిరాం నాయక్, మాజీ ఎంపిటిసి గుగులోత్ దుబ్లి, నాయకులు భూక్య యాదగిరి, ఉపాధ్యాయులు పానుగోతు యాదగిరి, పంచాయితీ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం



**ప్రజాపక్షం/త్రిపురారం:** ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ అన్నారు.మంగళవారం గ్రామపంచాయతీ వద్ద ఎస్‌బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ సొంత ఖర్చులతో ఇన్సూరెన్స్ చేయించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామసభలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ ఇన్సూరెన్స్ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇన్సూరెన్స్ పథకాల వల్ల నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తుందని అన్నారు. ఎస్బీఐ ఇన్సూరెన్స్ పథకం ప్రమాద బాధితులకు నిబంధనల ప్రకారం రెండు లక్షల రూపాయలు అందిస్తుందని వివరించారు.

## ఘనంగా చెరుకు లక్ష్మి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** హంస ఫౌండేషన్ చైర్మన్, పూర్వ ఉపాధ్యాయురాలు చెరుకు లక్ష్మి జన్మదిన వేడుకలు మంగళవారం నకిరేకల్‌లోని ఆమె నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్,తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్,ప్రజా సంఘాల నాయకులు పలస యాదగిరి,నిర్మల, బెల్లంకొండ లింగయ్య పాల్గొన్నారు.



## గ్రామ సభలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** వచ్చే నాలుగు రోజులపాటు జిల్లావ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభల కోసం మండలాల వారీగా ఎంపిడిఓలు, తహశీల్దార్లు పక్కా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి గ్రామసభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. జిల్లాలో నిర్వహించే గ్రామ సభలు, శానిటేషన్, తాగునీరు, సీజనల్ వ్యాధుల నివారణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ల సవరణలపై కలెక్టర్, జిల్లా ఎస్‌పి కె. నరసింహాతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బందితోపాటు, మండల స్థాయి అధికారులు కూడా ఖచ్చితంగా గ్రామసభల్లో పాల్గొనేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల్లో నిర్వహించాలని, గ్రామసభలు అధికారులందరూ హాజరు కావాలన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వివరించాలన్నారు. సోషల్ మీడియా వేదికల ద్వారా ఈ ప్రక్రియపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 72 శాతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లాను 3వ స్థానంలో నిలిపినందుకు వ్యవసాయ శాఖ అధికారులను అభినందించారు. జిల్లా ప్రగతిలో అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో నిర్వహించబోయే గ్రామసభలు, వార్డు సభలను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉందని జిల్లా ఎస్‌పి కె. నరసింహ తెలిపారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో పోలీసు శాఖ నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనిచేస్తుందని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించే అన్ని ప్రాంతాల్లో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌డిఓ సన్యాసయ్య, జడ్‌పి సిఈఓ శిరీష, డిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, డిపిఓ యాదగిరి, డిఏఓ శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, జిల్లా ఫైర్ అధికారి కృష్ణారెడ్డి, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణలతపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి నాయకుల వినతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఏరియా ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తున్న స్వర్ణలత వర్కర్లను వేదింపులకు గురి చేస్తుందని ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో 30 సంవత్సరాల నుంచి వివిధ విభాగాల్లో పని చేస్తున్న వర్కర్లను ఇబ్బందులకు గురి చేసి దుర్భాషలాడుతున్న స్వర్ణలతపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ విషయమై తనపై ఫిర్యాదు చేస్తారా మిమ్మల్ని వదలను అంటూ బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న కొంతమంది బదిలీపై వెళ్తున్నారని వారు వెళ్లిన తరువాత మీ సంగతి చూస్తానని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని చెప్పారు. వర్కర్లు సెలవులు మంజూరు చేయమని కోరగా నాపై అధికారులకు ఫిర్యాదు చేస్తారా అంటూ సెలవులు ఇవ్వను మీ దిక్కున్నచోట చెప్పుకోండంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న స్వర్ణలత, సూపర్‌వైజర్ నాగరాజులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. వారి వెంట సీపీఐ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా కనకయ్య, ఎస్.ఎ.షమీం, డి.శాంత, కోటయ్య, అంజయ్య, బుచ్చయ్య, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల మహాసభకు తరలిరావాలి

**పాత్రికేయులకు టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపు**



**ప్రజాపక్షం/నకిరేకల్:** నకిరేకల్ పట్టణంలోని వినాయక్ బ్యాంకెట్ హాల్‌లో నేడు నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నల్లగొండ జిల్లా జర్నలిస్టుల మహాసభకు జిల్లా వ్యాప్తంగా పట్టణ,మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులంతా పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం నకిరేకల్ పట్టణంలో మహాసభ ఏర్పాట్లను పరిశీలించారు.మహాసభ ప్రతినిధుల నోటుబుక్‌ను విడుదల చేశారు. ఆహ్వాన సంఘం నాయకులకు మహాసభ విజయవంతం కై పలు సూచనలు సలహాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ,సంక్షేమం,వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ఈ మహాసభ కీలక వేదికగా నిలవనుందని తెలిపారు.ఈమహాసభలకు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ,సంఘం రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరుకానున్నారని తెలిపారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పులిమామిడి మహేందర్,అబ్బోజు మదనాచారి,దోటి శ్రీను,చెరుకు సతీష్,రేపాల సతీష్,గండమల్ల రాములు,కందగట్ల శ్రీధర్,పరమేశ్,రాము,రవీంద్రాచారి,సాయి,రాజు,నరసింహ, రమేష్ శంకర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## పతకాలు సాధించడం అభినందనీయం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గత నెల 24న గోవా రాష్ట్రం నందు నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026 నందు తెలంగాణ రాష్ట్రం నుండి సూర్యాపేట జిల్లాకు చెందిన స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ విజయ్ విద్యార్థులు వివిధ ఏజ్ కేటగిరిలలో గోల్డ్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు మంగళవారం సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ సూర్యాపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ తాహెర్‌పాషా, ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో సేవలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ అమరుల స్ఫూర్తితో ప్రజలకు విలువైన పోలీసు సేవలను వేగవంతంగా అందించాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి, సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. స్వరాష్ట్ర సాధనలో మహానుభావుల త్యాగాలు కృషి గురించి సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్న కుమార్, డిసిఆర్‌బి డిఎస్‌పి రవి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఆర్‌ఐలు ప్రవీణ్ కుమార్, జానయ్య, ఎస్‌ఐ యాకూబ్, ఝాన్సీరాణి, నీలిమ, ఆర్‌ఎస్‌ఐలు సురేష్, సాయిరాం, అన్వర్, అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నీటి వనరులను పెంపొందించుకోవాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నీటి వనరుల పెంపుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. జల సంచాయి జన్ భాగిదారి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి వనరుల వినియోగం, నీటి వనరుల పొదుపు పై అవగాహన కల్పించారు. ఎంపిడివో స్వర్ణలత మాట్లాడుతూ జల వనరులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నీటి వనరుల సంరక్షణపై ఈ సమావేశం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం యాదయ్య, పంచాయతీ కార్యదర్శి డాకునాయక్, ఉపసర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, ఏపివో రామచంద్రం, సిసిలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మహిళా సమాఖ్య అధ్యక్షులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో యాదవ విద్యావంతుల వేదిక మండల అధ్యక్షుడు గోగు వెంకటేశ్వర్లు తల్లి గోగు అంతమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతిచెందగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య, ఉపసర్పంచ్ నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ పాల్గొన్నారు.



## బాసర ట్రిపుల్ ఐఐటి ఎంపికైన, మండల టాపర్‌కు అభినందన

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండల కేంద్రంలోనిజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ ఎగురవేశారు. అనంతరం 20252026 విద్యా సంవత్సరం పదవతరగతి ఫలితాలలో తుర్కపల్లి మండలంలో టాపర్‌గా నిలిచి (ఆర్‌జియుకెటి (ట్రిపుల్‌ఐటి) బాసరకు ఎంపికయిన పాఠశాల విద్యార్థిని తాటికొండ వైష్ణవిని జిల్లా పాలనాధికారిచే అందించబడిన శాలువాతో ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సోమల్ల వెంకటేశ్ జ్ఞాపికతో, ఉపసర్పంచ్ పల్లె నరేశ్ ప్రశంసా పత్రం తో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేస శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీశ్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వర రావు, శ్రీ రాంభట్ల మాధురి, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, అదరాసుపల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమౌళి, భూక్య గోవింద్, నారి అనూష, బాస్కర్ పాల్గొన్నారు.

## 108 హోమగుండాలచే మహా సుదర్శన నరసింహ హోమం

**ప్రజాపక్షం/భువనగిరి** : యాదాద్రి భువనగిరి జిల్లాలో 108 హోమగుండాలచే మహా సుదర్శన నరసింహ హోమాన్ని 108 మంది ఋత్వికులతో, 333 మంది దంపతులు ఏకకాలంలో హోమాన్ని నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మంటపంలో 108 హోమగుండాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అక్కడ మహా సుదర్శన నరసింహ హోమాన్ని నిర్వహించడం జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు హోమంలో పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో నిర్వాహణ కార్యక్రమాన్ని పూర్తిగా వుప్పల సంతోష్ కుమార్ గారు చేయటం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు, దిట్ట కవి శ్రవణాచార్యులు తెలిపారు.



# సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం

**ప్రజాపక్షం/గరిడేపల్లి**: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో సిపిఐ పార్టీ, గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్యల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల ఉన్న వారందరికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ గ్రామాల నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా ఎన్నికైన వారు ప్రేమతో తమ స్వంత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. గ్రామం నుండి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న సీనియర్ ప్రభుత్వ ఉపాధ్యాయులు, నందిపాటి సైదులు, డిఎస్‌పి పోకల రంజిత్, సీనియర్ ఉద్యోగులు తమ సందేశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, అప్పయ్య, మంగలపల్లి నాగేంద్రబాబు, కిరణ్, ఆంజనేయులు, ఈద ప్రసాద్, పుల్లయ్య పాల్గొన్నారు.



# రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన



**ప్రజాపక్షం/భువనగిరి** : జిల్లా కేంద్రమైన భువనగిరిలో ప్రమాద బాధితుల కోసం, అత్యవసరాల కోసం బ్లడ్ బ్యాంకు ఎంతో అవసరమని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రెడ్ క్రాస్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 990 గజాల స్థలాన్ని కేటాయించడంతో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. జిల్లా కేంద్రంలో బ్లడ్ బ్యాంకు లేక తల సేమియా రోగులు అత్యవసర రోగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల, పలువురు కౌన్సిలర్లు, ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి ఆవస్ ఉర్ రహమాన్ చిస్తి, రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి మాట్లాడుతూ సెంటర్ ఎస్ సాఫ్ట్వేర్ సంస్థ అధినేత పి.శ్రీధర్ రెడ్డి, రెడ్క్రాస్ భవన నిర్మాణానికి రూ.రెండు కోట్లు విరాళంగా ప్రకటించారని తెలిపారు. ఏడాది లోపల నిర్మాణం పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు.

# కెసిఆర్ హయాంలోనే కోటి ఉద్యోగాల కల్పన

### నల్లగొండలోరాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ ప్రారంభించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉపయోగపడేలా రూపొందించిన రాకేష్ రెడ్డి ఈక్లాసెస్ యాప్‌ను జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈసందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల పరీక్షలకు ఒకే చోట పరిష్కారం దొరికేలా యాప్ రూపొందించడం అభినందనీయమన్నారు.కాక్రోచ్ లాంటి యాప్‌కు 15 రోజుల్లోనే 15 లక్షల మంది ఫాలోవర్లుగా మారడం ప్రభుత్వాల పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు.పవన్ కల్యాణ్ ఏదో శూన్యంలో మాట్లాడుతున్నారని,సినిమా డైలాగులు కొడుతున్నారని విమర్శించారు. ఆయనను ఎవరు అడ్డుకున్నారో, ఎవరు ఏమన్నారో చెప్పడం లేదని,పేర్లు చెప్పకుండా గాల్లో మాట్లాడటం సరికాదని అన్నారు. తస్మాత్ జాగ్రత్త, తెలంగాణ గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని జగదీష్ రెడ్డి హెచ్చరించారు.



## అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలు పట్టివేత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మట్టి తవ్వకం రవాణాపై నిర్వహించిన తనిఖీలలో దేశ్ముఖి గ్రామ సమీపంలోని సర్వే నెం.648/9 ప్రాంతంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తవ్వి మూడు లారీల ద్వారా తరలిస్తున్న నలుగురు వ్యక్తులను మంగళవారం పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం విచారణలో ప్రధాన నిందితుడు దేశ్ముఖి గ్రామం కనమోని శివశంకర్(31) అక్రమంగా మట్టిని తవ్వి విక్రయించడం ద్వారా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ కార్యకలాపాలకు పాల్పడినట్లు ఒప్పుకోగా అతని ఆదేశాల మేరకు టిప్పర్ లారీలను నడుపుతున్న డ్రైవర్లు తంతరపల్లి కుమార్, ఒర్సు గిరి, దాసర్ల పరమేష్లు అక్రమ మట్టి రవాణాలో పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల వద్ద నుండి మట్టితో లోడ్ చేయబడిన మూడు లారీలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ చరిత్రలో ఉద్యమకారులు సజీవం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తెలంగాణ చరిత్రలో ఉద్యమకారులు సజీవంగా ఉంటారని, ప్రతి ఉద్యమకారుడు ఒక సజీవ ఆధ్యాయంగా నిలిచిపోతారని హుజూర్‌నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిదానానికి సిద్ధమై తన రెండు కాళ్లు, చేయి పొగొట్టుకున్న ఉద్యమకారుడు పిడమర్తి నాగరాజును మండల పరిధిలోని రాయినిగూడెం లో కలిసి సహపంక్తి భోజనం చేశారు. హుజూర్‌నగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో మొట్ట మొదటిగా నాగరాజుకు ఇవ్వాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాంసైదులు, పల్లెపంగు నాగరాజు, హేమ్లానాయక్, తక్కెళ్ల నాగార్జున, నరేష్‌కుమార్, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.



## కోదాడ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రశంసాపత్రం



**ప్రజాపక్షం/కోదాడ**: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రశంసాపత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అందుకున్నట్లు మండల విద్యాధికారి సలీంషరీఫ్ తెలిపారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సమ్మర్ క్యాంపు, యోగా, డ్రాయింగ్, డ్యాన్స్, క్రీడలు, కంప్యూటర్ విద్య, సైన్స్ ప్రయోగాలు, వ్యక్తిత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాల పట్ల ప్రశంసాపత్రం అందుకున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్‌పి కె.నర్సింహా, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా పర్యావరణ శాఖ అధికారి ఎల్.దేవరాజు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంతో మరణించిన తుడుం నర్సయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి అండగా మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, కొడపాక పాపయ్య, వేముల లక్ష్మయ్య, మధు, పెద్దోల చంద్రమౌళి, మనే చంద్రయ, ఎర్ర కిష్టయ్య, అన్నం పట్ల కళాకార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/రామన్నపేట** : పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షులు బోగోజు గోవర్ధనాచారి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని పెన్షనర్స్ భవన్‌లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు గంగుల రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పెన్షనర్స్ ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రాష్ట్ర నాయకత్వం పలుమార్లు వినతి పత్రాలు అందజేసిందని అయినా సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి గోదాసు అంజయ్య మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన డిఆర్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, రెండవ పిఆర్సిని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులను అందజేయాలని, హెల్త్ కార్డు లేక రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులు తాటికొండ సూర్యనారాయణ, ఎండి మన్సూర్ అలీ, తౌటం బిక్షపతి, కే.వెంకటయ్య, కే.సుదర్శన్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకులు విఫలమయ్యారని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిపిఐ పట్టణ కమిటి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్షం భవనం నందు సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను బూర వెంకటేశ్వర్లు, జాతీయ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు చామల అశోక్ కుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరుతో ఆస్తులను కూడబెట్టిన బడా నేతల ఆస్తులను జాతీయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దంతాల రాంబాబు, అనంతుల మల్లేశ్వరి, గుగులోతు రాజారాం, దంతాల పద్మరేఖ, బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, పొదిల వెంకటమ్మ, ఖమ్మంపాటి లక్ష్మి, రెడ్డిమల్ల శ్రీనివాస్, వెంకన్న, శంకర్ పాల్గొన్నారు.



# ఉద్యమ అమరుల ఆకాంక్షలే లక్ష్యంగా ముందుకు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ ఉద్యమ అమరుల ఆకాంక్షల సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని టిజెఏసి 2009 జిల్లా కోఆర్డినేటర్ ధర్మార్జున్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో మార్కెట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి టిజెఏసి సూర్యాపేట ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందారి డేవిడ్ కుమార్, గందూరి రమేష్, గట్ల రమాశంకర్ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం కోదాడ కోర్టు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య, ఫస్ట్ ఎడిఎం జడ్జి మహమ్మద్ ఉమర్, సెకండ్ ఎడిఎం జడ్జి జాకీయా సుల్తానాలతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, నాయకులు వెంకటరత్నంబాబు, వైస్ చైర్మన్ దేవరం మల్లేశ్వరి, మాజీ సర్పంచ్ పార సీతయ్య పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నేరేడుచర్ల పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.

**ప్రజాపక్షం/మునగాల:** అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు షేక్ అజీజ్



మియా, పచ్చిపాల అశ్విని, వీరబోయిన నరేష్, కేసగాని కామేశ్వరి వెంకన్న పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని గారకుంటతండాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సందీప్‌నాయక్, వెంకట్రాంనాయక్, రవీందర్‌నాయక్, బాలునాయక్, నరేందర్‌నాయక్, సర్దార్, నాగునాయక్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** 14 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి శాంతియుత పందాలో ఉద్యమనేత కెసిఆర్ అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె నయీం, పైడిమర్రి సత్యబాబు, చీమ నరేష్, చీమ శ్రీనివాసరావు, కుక్కడపు బాబు, ఉపేందర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ









వేడుకలు మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు పాల్గొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, మున్సిపల్ కాంప్లెక్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి అమరువీరు స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం మహనీయులైన మహాత్మగాంధీ, డాక్టర్ బీఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాలను ఆవిష్కరించి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం బీఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐఐటీలో ఆలిండియా ఎస్టీ కేటగిరిలో 32వ ర్యాంకు సాధించిన గిరిజన విద్యార్థి కుర్ర కృష్ణప్రసాద్ ఉన్నత చదువుల నిమిత్తం రూ.50వేల ఆర్థిక సహాయం చెక్కును అందించారు. అదేవిధంగా గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ.10లక్షలు, ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ వారికి రూ.6లక్షలు, జప్తివీరప్పగూడెం రామాలయం నిర్మాణానికి రూ.5లక్షల చెక్కులను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీషనవీన్, నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, భారతి రాగ్యానాయక్, డాక్టర్ రాజు, ఎంఈవో ధర్మానాయక్, బాలాజీనాయక్, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, కుర్ర అశోక్‌నాయక్ పాల్గొన్నారు.

అదేవిధంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ శ్రీజ, ఆయా పోలీస్ స్టేషన్లలో సీఐలు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఆయా పార్టీల నాయకులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**అమరుల కలలను సాకారం చేయాలి...**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు ప్రాణ త్యాగాలు చేశారని వారి త్యాగాలు వృధా కాకుండా చూడాలని విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను మంగళవారం పేద సిక్కుల కుటుంబాల మధ్య జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణి చేశారు. కార్యక్రమంలో అర్జున్‌సింగ్, అవతార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోందని, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది



అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించి, రాష్ట్ర



ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఇరుగు కోటేశ్వరి, వడ్డె





శ్యాంసుందర్ రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిఓ బిస్ రాజేశ్వర్, ఏపిఓ రవి, పోలీస్ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, ఆయా కార్యాలయాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నాంపల్లి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో తహసీల్దార్ గూగులోతు దేవాసింగ్,ఎంపీడీవో రామకృష్ణ శర్మ,సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్:** పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు,రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

**ప్రజాపక్షం/త్రిపురారం:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన త్రిపురారంలో ఘనంగా నిర్వహించారు.





# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రత్న కుమారి, ద్వితీయ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్ డి.సత్తయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎ.మజీద్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎస్.శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట పట్టణ కేంద్రంలో సుభాష్ సెంటర్ దగ్గర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా యువ మోర్చా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు పాల్గొన్నారు.

కుంకుడుపాముల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్ల మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బొక్క యాదిరెడ్డి పాల్గొన్నారు.

బోగారం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూనూరు సాయికుమార్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైకానీ ఉమా మహేష్ యాదవ్, వార్డు మెంబర్లు, పంచాయతీ సెక్రెటరీ అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల కేంద్రంలో పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ వెంకటరెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శేషగిరిరావు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలలో, జెండా ఆవిష్కరించారు.



**ప్రజాపక్షం/భువనగిరి** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆరోగ్య భద్రత రీత్యా వారికి శానిటైజర్ లు, మాస్కులు, గ్లౌస్‌లు, మాస్కులు, సబ్బులు తదితర వస్తువులు అందజేయడం జరిగింది. సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబ్ యాకుబ్, రామకృష్ణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నడిగూడెం:** దశాబ్దాల కల తెలంగాణ స్వరాష్ట్ర కల నెరవేరిన రోజు జూన్ 2 అని సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.







తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ నాగరాజు, దున్న శ్రీకాంత్, దున్న లింగయ్య, దున్నా మనీషా, ప్రదీప్, విజయ నాగరాజు పాల్గొన్నారు.

నడిగూడెం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘన నిర్వహించారు. ఈసందర్భంగా మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్‌అహ్మద్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు గుండు అనంతరాములు, ఎల్ బాలాజీ, ఎండి ఇబ్రహీం, అలుగుబెల్లి అప్పారెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్** : తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో మంది తమ ప్రాణాలు అర్పించి ప్రత్యేక రాష్ట్రం సాధించేందుకు కృషి చేసిన వారికి జోహార్లని తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కార్యాలయం ఎదుట జాతీయ జెండా ఆవిష్కరించి పోలీసు వందనం స్వీకరించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, కాసు ఆంజనేయులు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, అశోక్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /భువనగిరి** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తి, వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి** :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతోపాటు ఆయాగ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అమర వీరులకు నివాళులర్పించారు.



**ప్రజాపక్షం/భువనగిరి** : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూల మాలవేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో అందే సాయి మాదిగ, బండారు శివశంకర్ మాదిగ, ఇటుకల స్వామి మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ, ఆనపట్ల బలస్వామి, గంగారాం తేజ, పడిగల మని, రవ మల్ల యాదగిరి, బాణోత్ దేశ్యానాయక్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చందంపేట**; తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం చందంపేట మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ శ్రీధర్‌బాబు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/డిండి**; తెలంగాణ స్వరాష్ట్ర సాధనకోసం నాడు సాయుధ పోరాటాన్ని నడిపిన సిపిఐ మలిదశ తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రత్యేక కార్యాచరణతో రాష్ట్ర సాధన కోసం ముందుండి పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను సిపిఐ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, కేశవులు, నాయకులు చక్రి, నవీన్, లింగమయ్య, వినయ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

మంగళవారం డిండి మండల కేంద్రంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని రమేష్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి రాఘవచారి, లింగమయ్య, ఫీర్ మహమ్మద్, తిరుపతయ్య, రామలక్ష్మయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతలపాలెం** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల్లో, మండలంలోని వివిధ గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామకృష్ణారెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పరమేష్, రైతు వేదిక వద్ద ఏఓ శశాంక్, మండల సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు ఎ. చిలికి, ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ రంగాచారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హెడ్మాస్టర్ నారపు రాజు శ్రీనివాస్, ఉషోదయ



పబ్లిక్ స్కూల్‌లో సిహెచ్ ఏడుకొండలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆత్రేయ, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి** : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల వేళ అర్వపల్లి గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లను సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నవీన్ రెడ్డి, ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్, వార్డు సభ్యులు చినపాక మానస, మేడి సంపత్, అంకిరెడ్డి ప్రవీణ్, జిపి సిబ్బంది సాయిని యాగనందం, దేవరకొండ నర్సయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గ్రామ సర్పంచ్ నాతాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సొంటి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీరాములు, నాయకులు కుందూరు వెంకటరెడ్డి, బండి మధుసూదన్ రెడ్డి, దేవిరెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోతె** : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఆంజనేయులు, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ శ్రీరాములుతోపాటు ఆయా గ్రామాల్లో గ్రామ సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**ప్రజాపక్షం/నూతనకల్** : మండలంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ గేయాన్ని ఆలపించారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.మున్సిపల్ కార్యాలయంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిజెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు.టీఎన్జీవోస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి జెండా ఎగరవేసి వేడుకలు జరిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర,మున్సిపల్ కార్పొరేటర్లు,టిఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి జె. శేఖర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ కృష్ణ,అసోసియేట్ ప్రెసిడెంట్ డిఐ.రాజు,వైస్ ప్రెసిడెంట్లు రణదేవ్,వై.రమ్య సుధ,కె. గోవర్ధన్ రెడ్డి,పి.ఆంజనేయులు,సంయుక్త కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాస్,పి.సుమలత,నాలుగో తరగతి ఉద్యోగుల నాయకులు భిక్షమయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ** :మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను మంగళవారం అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సి.మున్నయ్య, పోలీస్ స్టేషన్‌లో నాంపల్లి సిఐ దూది రాజు,ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ శంకర్ నాయక్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

**ప్రజాపక్షం/చండూరు** : చండూరులో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఆర్‌డిఓ శ్రీదేవి,మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బండారు యాదగిరి,తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రమాకాంత్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు జెండా ఆవిష్కరణ చేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశం, పుల్లెంల సర్పంచ్ ముక్కాముల వెంకన్న యాదవ్,ఇడికుడ సర్పంచ్ పాల్వాయి రమాదేవి శ్రవణ్ కుమార్,చామలపల్లి సర్పంచ్ ముదిగొండ



ఆంజనేయులు,బంగారిగడ్డ సర్పంచ్ బోయపల్లి సునీత శ్రీనివాసులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తిప్పర్తి** :తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం తిప్పర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బద్దం రజిత సుధీర్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా ఉద్యమకారులు పాశం నరేష్ రెడ్డి,ఆదిమూలం ప్రశాంత్‌లను శాలువాలతో




సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్,ఉపసర్పంచ్ దేవకమ్మ,మాజీ సర్పంచ్ జాకటి మోష పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** కోట్లాది ప్రజల ఆకాంక్షతో వెలసి ఏర్పడిన స్వరాష్ట్ర ఏర్పాటు సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎంఎల్‌ఏ బాలునాయక్ ఎగురవేశారు. అనంతరం పట్టణంలోని ఆర్డివో, ఎంపిడివో, మున్సిపల్ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో పద్మప్రియ, డిఎస్పి శ్రీనివాస్‌రావు, ఎంపిడివో డానియల్, కమిషనర్ రామదుర్గారెడ్డి, చైర్మన్ పున్న శైలజ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలో జాతీయ జెండాను, పార్టీ జెండాను బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, మండల మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపిపి సర్వయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్‌గౌడ్,విద్యాసాగర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునుగోడు**: తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, మండలంలోని 28 గ్రామపంచాయతీలు, వివిధ పార్టీ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ అమరవీరులకు జోహార్లు తెలిపారు.

**ప్రజాపక్షం/నార్కెట్‌పల్లి** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం వేడుకలు ఘనంగా జరిగాయి.ఎస్ఐ పందిరి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/గుండాల/చివ్వెంల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవరబోయిన ఐలయ్య, జిల్లా నాయకులు రామ్‌రెడ్డి, వెంకన్న, పిఏసిఎస్సి చైర్మన్ బిక్షంగౌడ్, పాల్గొన్నారు.

## తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి

**ప్రజాపక్షం/చింతలపాలెం :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు మంగళవారం సర్పంచులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ల సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రూ.18వేల వేతనాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగాల పుల్లయ్య, టీచర్లు మస్తాన్‌బీ, మాజీ ఎంపిటిసి అమరబోయిన శ్రీనివాస్, సిహెచ్ సురేందర్ పాల్గొన్నారు.

## సిద్ధార్థను పరామర్శించిన ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/చండూరు** :సిపిఐ చండూరు మండల కార్యవర్గ సభ్యుడు ఇరిగి సంజీవ కుమారుడు ఇరిగి సిద్ధార్థ అనారోగ్య కారణంతో నల్లగొండ పట్టణంలోని ఐకాన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.చికిత్స పొందుతున్న సిద్ధార్థను సిపిఐజిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయన వేంట సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్,బరిగెల వెంకటేష్ లు ఉన్నారు



## హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/నకిరేకల్** : బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముందస్తుగా ఆయనను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ

**ప్రజాపక్షం/చండూరు :** కోమటిరెడ్డి లక్ష్మి,రాజగోపాల్ రెడ్డి దంపతులను ఆదర్శంగా తీసుకొని చండూరు మున్సిపాలిటీలోని నిరుపేదలకు ప్రతినెలా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ప్రతినెలా 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ కార్యక్రమం సోమవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,చండూరు మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,కలిమికొండ జనార్ధన్,డీసీఈబీ మాజీ డైరెక్టర్ సుష్మ వెంకన్న హాజరై మాట్లాడారు.

## ఉద్యమకారులకు సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో చారిత్రాత్మక పాత్ర పోషించిన తొలి, మలిదశ ఉద్యమకారులను మంగళవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్, రాజకీయ జేఏసీ ఛైర్మన్ మాలి ధర్మపాల్‌రెడ్డిలు శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణాలో ఉద్యమకారులకు ఎల్లప్పుడు సముచిత స్థానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, మోతె శోభన్‌రెడ్డి, అమరుడు శ్రీకాంతాచారి తండ్రి వెంకటాచారి, శ్రీనివాస్, జాడి రాజు, తాళ్లపల్లి రవి, మాడుగుల శ్రీనివాస్, బొప్పని నాగేష్, బెజ్జం సాయి పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తాం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పెద్ద సంఖ్యలో హాజరైన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నాట్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డాన్స్ కళ్యాణి శేఖర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా మాస్టర్ నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన విన్యాసాలు అతిథులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులు కళాకారులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిమాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,చిరుమర్తి లింగయ్య,రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి,చెరుకు సుధాకర్ తదితరులు గడియారం సెంటర్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. శ్రీకాంతాచారి విగ్రహానికి,ఎన్‌జి కాలేజీ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.

## వేడుకలు నిర్వహించకపోవడంపై ఆగ్రహం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లిలోని పీఏసీఎస్ కార్యాలయం,వ్యవసాయ మార్కెట్ ఉప కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించకపోవడంపై భీమ్ ఆర్మీ ఆగ్రహం వ్యక్తం చేసింది.పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భీమ్ ఆర్మీజిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలందరూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తుంటే పీఏసీఎస్ కార్యాలయం,వ్యవసాయ మార్కెట్ ఉపకార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ రాకేష్,బోడ సాయిరామ్,బండారు చరణ్, ఎన్నమల్ల యశ్వంత్,నవీన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.